ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

సంక్షిప్తి

ప్రభుత్వ న్యాయవాదులు - నిజామాబాద్ జిల్లా - నిజామాబాద్ జిల్లాలోని బాన్స్వాడ జూనియర్ సివిల్ న్యాయమూర్తిగారి న్యాయస్థానములో సహాయ ప్రభుత్వ న్యాయవాదిగా శ్రీ ఎం. లక్ష్మినారాయణ మూర్తి, న్యాయవాదిగారిని నియసమిస్తూ - ఉత్తర్వులు - జారీచేయడమైనది.

- -

న్యాయ (ఎల్.2) శాఖ

జి.ఓ.ఆర్.టి.నం. ______ తేదిః **27.11.2.008.**

ఈ క్రింది వానిని చదవండిః

1) జి.ఓ.ఎం.ఎస్.నం.187, న్యాయ శాఖ, తేదిః 06.12.2000.
2) జి.ఓ.ఆర్.టి.నం.1090, న్యాయ శాఖ, తేదిః 09.06.2004.
3) నిజామాబాద్ జిల్లా కలెక్టరు గారి 29.09.2008 తేదీగల లేఖ సంఖ్య సి.3/5050/2008.

-000-

ఉత్తర్వుః

శ్రీ ఎం. లక్ష్మినారాయణమూర్తి, న్యాయవాది, బాన్స్వాడ గారిని నిజామాబాద్ జిల్లాలోని బాన్స్వాడ జూనియర్ సివిల్ న్యాయమూర్తిగారి న్యాయస్థానములోసహాయ ప్రభుత్వ న్యాయవాదిగా ఆ పదవీ బాధ్యతలను చేపట్టిన తేదీనుండి మూడు సంవత్సరముల కాలవ్యవధికి లేదా ప్రభుత్వము తదుపరి ఉత్తర్వులు జారీచేయునంతవరకు ప్రభుత్వము తరఫున సివిల్ కేసులను నిర్వహించుట కొరకు యిందుమూలముగా నియమించడమైనది. జి.ఓ.ఎం.ఎస్.నం.187, న్యాయ శాఖ, తేదిః 06.12.2000 లోగల సర్వీసు నిబంధనలు ఈయనకు వర్తించును.

2. ఈయనకు నెల ఒక్కింటికి రూ.5,000/- (అక్షరాల ఐదువేల రూపాయలు మాత్రమే) గౌరవవేతనము చెల్లించబడును.

3. ఈయన పదవీ బాధ్యతలను చేపట్టిన తేదీని ప్రభుత్వమునకు తెలియజేయవలెను.

(ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నరుగారి ఉత్తర్వులమేరకు మరియు వారి పేరిట)

వి. సూరి అప్పారావు,
ప్రభుత్వ కార్యదర్శి,
శాసన వ్యవహారములు మరియు న్యాయపాలన (I/c).

ఈ క్రింది వారికిః
శ్రీ ఎం. లక్ష్మినారాయణ మూర్తి, న్యాయవాది, బాన్స్వాడగారికి
నిజామాబాద్ జిల్లా కలెక్టరుగారి ద్వారా.
నిజామాబాద్ జిల్లా కలెక్టరు.
నిజామాబాద్ జిల్లా మరియు సెషన్స్ న్యాయమూర్తి.
బాన్స్వాడ జూనియర్ సివిల్ న్యాయవమూర్తి.
నిజామాబాద్ జిల్లా కోశాధికారి.
ఆంధ్రప్రదేశ రాష్ట్ర ప్రధాన గణాంకాధికారి, హైదరాబాదు.
రిజిస్ట్రార్, ఆం.ప్ర. ఉన్నత న్యాయస్థానము, హైదరాబాదు.
సంచాలకులు, సమాచార మరియు పౌరసంబంధాలు, హైదరాబాదు.
ఈ క్రింది వారికి ప్రతులుః
గౌరవనీయ ముఖ్య మంత్రిగారి ముఖ్య కార్యదర్శిగారి ఆంతరంగిక కార్యదర్శిగారికి.
గౌరవనీయ న్యాయ & కోర్టులు, సాంకేతిక విద్య & పారిశ్రామిక శిక్షణా సంస్థల మంత్రిగారి ఆంతరంగిక కార్యదర్శిగారికి.
ప్రభుత్వకార్యదర్శి, శాసన వ్యవహారములు & న్యాయపాలనగారి ఆంతరంగిక కార్యదర్శి.
ప్రభుత్వ కార్యదర్శి, న్యాయ వ్యవహారములుగారి ఆంతరంగిక కార్యదర్శి.
శ్రీ ఎ.బి.కె. ప్రసాద్ గారు, అధ్యక్షులు, అధికారి భాషా సంఘం, ఆం.ప్ర. సచివాలయము, హైదరాబాదు.
ప్రత్యేక అధికారి, ఐ.టి. & సి శాఖ. (ఈ ఉత్తర్వులను www.aponline.com నందు ఉంచడం కొరకు)
నోడల్ అధికారి, న్యాయ శాఖ.
స్టా/ఫై మరియు మి/ప్ర.

//ఉత్తర్వుల మేరకు పంపడమైనది//

విభాగాధికారి .